# 16

# ప్రార్థనపై ఆచరణయోగ్యమైన సూచకాలు (5:13-18)

మీకు ఏలీయా గుర్తున్నాడా? ఆయన పాత నిబంధనలోని దుష్టుడైన అహాబు రాజుతో దవడకు దవడ అన్నట్టుగా ఎదురు నిలిచి రానున్న మూడు సంవత్సరాలు వర్షం కురవదని రాజుతో చెప్పినవాడైయున్నాడు. ఈయన నిర్భయ విశ్వాసముగల మనుష్యుడైయుండి చనిపోయిన బాలుడి కొరకు ప్రార్థన చేయగా ఆ బాలుడు తిరిగి జీవం పొందాడు. దేవుని సత్యమును వ్యతిరేకించు వారితో భయము లేకుండా వాదించువాడై బయలు యొక్క 450 ప్రవక్తలను మరియు అష్టారోతుదేవి యొక్క 400 మంది ప్రవక్తలను "పరలోకము నుండి వచ్చు అగ్ని" పోటిలో కర్మెలు కొండపై నుండి సవాళు చేసినవాడై విజయోత్సహ సంబరములో వారి తలలను ఛేధించెను. ఈ 20వ శతాబ్దములో ఎలా ఒక సామాన్య మనుష్యుడు ఇటువంటి గొప్ప మనిషితో పోల్చుకోగలడు?

దేవుని గొప్ప ప్రజలు ప్రార్థన చేసేడివారని మనము తప్పక చూడవలసిన వారమైయున్నామని యాకోబు చెప్పుచున్నాడు! వారు వారి ప్రార్థన గూర్చి కావాలని మాట్లాడేవారు కారు లేదా వారి ప్రార్థనలో వారికున్న విశ్వాసమును ప్రచారం చేసుకొనే వారు కారు, చివరకు ప్రార్థనను గూర్చి సమస్తమును వివరించెడి వారు కూడ కాదు. దేవుని గొప్ప ప్రజలెవరనగా, విధేయత కలిగి, సమర్పణ కలిగినవారు, వాస్తవంగా ప్రార్థించడానికి సమయాన్ని కేటాయించినవారు. ఈ ప్రజలు మనకంటే ఎక్కువ సమయాన్నేమి కలిగిలేరు. మనం మన జీవితాలను వివిధ పనులచే నింపుకుంటాము. వాటన్నింటి కంటెను వీరు ప్రార్థనే ప్రాముఖ్యమైనదని పరిగణించారు. దేవుని యందు విశ్వాసముంచుచు, తన పిల్లల యొక్క మనవులను వినుచూ సమాధానం తెలుపుచూ, ఈ ప్రజలు ఏలీయావలె ప్రార్థన ద్వారా తండ్రి యొక్క శక్తిని చాటి చెప్పినవారు.

యాకోబు పత్రిక దాని స్వభావములో ఆచరణ యోగ్యమైనది. పత్రిక ప్రార్థనలో సంబంధం కలదని నీవు సహజంగా నమ్ముతావు. అవును! విశ్వాసమనునది ఎట్లు మన ప్రార్థన జీవితంలో మార్పును తేగలదని యాకోబు మనకు చూపించబోవుచున్నాడు. మన పాఠములోని వాక్యభాగములో 5:13-18లో, ప్రార్థన పై మనము జాగ్రత్తగా చదువవలసిన కొన్ని లోతైన మార్గదర్శక సూచనలు అందించుచున్నది.

### ప్రార్థించుటకు పిలుపునిచ్చు కష్టమైన పరిస్థితులు

యాకోబు, తన వాడుకచొప్పున, మిక్కిలి ఆచరణయోగ్యమైన హెచ్చరికలను యిచ్చెను. ప్రార్థన అవసరమైయున్న కాలాలను మరియు పరిస్థితులను ఆయన ఎత్తిచూపెను. మనలను మనము ప్రార్థనలో దేవునికి విధేయులనుగా చేసుకోవాల్సిన మూడు ప్రత్యేకమైన సమయాలను జ్ఞాపకము చేసెను - శోధింపబడుచున్నప్పుడు, అనారోగ్యమును ఎదుర్కొంటున్నప్పుడు,

మరియు పాపముచేత అధిగమించబడినప్పుడు. రండి, ఈ పరిస్థితులన్నింటిని విడివిడిగా ప్రతి ఒక్కరము ఆలోచన చేద్దాము.

మొదట శ్రమలను ఎదుర్కొంటున్నప్పుడు ప్రార్థన అనేది అవసరమైయున్నది. 13వ వచనములో, "మీలో ఎవనికైనను శ్రమ సంభవించెనా? అతడు ప్రార్థనచేయవలెను ..." అని చెప్పెను (NIV). ఈ తర్జుమాలో ఉపయోగించబడిన పదాలు NIVలోని "శ్రమ" అను పదము యొక్క అర్థమును కొలుచుటకు సహాయపడెను. KJV తర్జుమా "బాధపడు" అని చెప్పెను. ASV, RSV మరియు NASBలు "శ్రమ" అను పదాలను ఉపయోగించాయి. ఈ పదాలన్నింటి కంటెను గ్రీకు పదము మరి విశాలమైనదిగా ఉంది. గతించిన J. W. రాబర్ట్ అనువాడు ఈ పదమును ఈ విధముగా వివరించాడు:

> యిక్కడ శ్రమ అనేది రోగము మరియు అనారోగ్యము కంటే సాధారణమైనది. వేరొకచోట దీని వాడుకలో అది శ్రమానుభవమును సూచించుచున్నది (2 తిమోతి 2:9) మరియు సువార్త పరిచర్య జీవితములోని శ్రమలు (2 తిమోతి 2:3; 4:5). 5:10లో యాకోబు "ప్రవక్తల శ్రమలు మరియు సహనమును" జ్ఞాపకం చేస్తున్నప్పుడు అదే పదాన్ని తిరిగి ఉపయోగిస్తున్నాడు.[1]

పదాల యొక్క ఈ భావముతో మన బాధ, విచారము, నష్టము, కృంగుదల లేదా దుఃఖమైనప్పటికీ మనము ప్రార్థన తట్టు తిరగాలని యాకోబు చెప్పుచున్న ఆలోచన మనము స్వీకరించాలి. కావలసిన సహాయంతో మనలను బలపరుస్తూ దేవుడు మన ప్రార్థనలను వింటూ సమాధానమిస్తున్నప్పుడు ఆయన యొక్క ప్రేమ మరియు సహాయాన్ని మరువక ఆయనను మహిమపరచాలి.

తరువాత, మనము అనారోగ్యులమై యుండినప్పుడు దేవునిని ఆనుకొని జీవించాలని యాకోబు స్పష్టం చేస్తున్నాడు. ఆయన ఈ విధంగా దీనిని స్పష్టం చేసెను, "మీలో ఎవడైనను రోగియై యున్నాడా? అతడు సంఘపు పెద్దలను పిలిపింపవలెను; వారు ప్రభువు నామమున అతనికి నూనె రాచి అతనికొరకు ప్రార్థనచేయవలెను. విశ్వాససహితమైన ప్రార్థన ఆ రోగిని స్వస్థపరచును" (5:14, 15ఎ). ఈ వచనాన్ని చదువుచున్నప్పుడు తరచూ మనము ఈ వాక్యభాగము యొక్క అర్థమునకు సంబంధించిన సిద్ధాంతపరమైన వాదనలో చిక్కుకొని పోతాము, మరియు మనమందరము యాకోబు చెప్పుచున్న ముఖ్యమైన *"రోగుల కొరకు ప్రార్థించుట"* అను ఆలోచనను మరచిపోతాము. యిది భౌతికమైన రోగాలన్నింటిలో చాలా సర్వసాధారణమైనది, దీనిని దేవుని వైపునకు మళ్ళించుడని యాకోబు చెప్పుచుండెను (1 పేతురు 5:6). రోగియైన వ్యక్తిని స్వస్థపరచునది ఏది? అది "విశ్వాససహితమైన ప్రార్థన" అని యాకోబు చెప్పుచున్నాడు. విశ్వాససహితమైన ప్రార్థనేదనగా దేవుడు మనమడుగు సమస్తమును చేయునని విశ్వసిస్తూ చేసెడి ప్రార్థన (1:6; 1 యోహాను 5:14).

కానీ మనము విశ్వాసముతో అడుగుదాము. కొంతమంది రోగులు స్వస్థతనొందరు, అన్నివేళల రోగులు స్వస్థతనొందెదరని తప్పుగా అర్థము చేసుకొనకండి. మన ప్రార్థనలు దేవునిని ఈ లోకములో పనిచేయులాగున మరియు పరిస్థితులను మార్చులాగున చేయగలవని నేను నమ్ముచున్నాను. హిజ్కియాకు 15 సంవత్సరములు ఆయుష్యు కాలాన్ని పెంచిన ఉదాహరణ (2 రాజులు 20) ఆయన ప్రార్థనలకు సమాధానమైయుండి, ఆ విషయాన్ని రుజువు చేయుచున్నది. మనము అర్థము చేసుకొనుటకు కావలసిన మూలవాక్యము

1 యోహాను 5:14, "... *ఆయన చిత్తానుసారముగా* మనమేది అడిగినను ..." అని యోహాను చెప్పిన దానియందు కలదు. (నొక్కి చెప్పింది నాది.) కొన్నిసార్లు మనకు కొన్ని చాలా ఎక్కువగా అవసరమైయుండి మన దేవుని సంకల్పమేమైయున్నదో కూడ ఆలోచించుట మరచిపోతాము. మనము వెనుకకు వెళ్ళి గెత్సేమనే తోటలో యేసు ప్రార్థనను పరీక్షించి అటువంటి ప్రార్థనా విధానాన్ని నేర్చుకోవాలి. మనకేది కావాలో దానిని దేవున్ని అడుగుట తప్పుకాదు, కానీ ఆయన చిత్తమేమైయున్నప్పటికిని దానిని అంగీకరించుటకు మనకు కావలసిన బలము మరియు సహనమును కొరకు అడగాలి.

మూడవది, మన పాపభీతి చేత బలహీనులమైనప్పుడు మనము దేవునిని ఆనుకోవాలని యాకోబు చెప్పుచున్నాడు. 15బి మరియు 16వ వచనములో ఆయన "అతడు పాపములు చేసినవాడైతే పాపక్షమాపణ నొందును. మీ పాపములను ఒకనితోనొకడు ఒప్పుకొనుడి; మీరు స్వస్థతపొందునట్లు ఒకనికొరకు ఒకడు ప్రార్థనచేయుడి. నీతిమంతుని విజ్ఞాపన మనఃపూర్వకమైనదై బహు బలముగలదై యుండును" అని చెప్పుచున్నాడు. 14వ వచనం మరియు 15వ వచనం మొదటి భాగములో ప్రస్తావించబడిన అదే వ్యక్తిని గూర్చి 15వ వచనం తరువాత భాగములో ప్రస్తావించబడ్డాడని వాక్య సందర్భమును బట్టి స్పష్టమగుచున్నది. మనుష్యులకు వచ్చు అనారోగ్యమనేది వ్యక్తిగత పాపముల వలన నేరుగా వచ్చేటటువంటి ఫలితమని యిక్కడ బోధించుట లేదు. అది అలా కనిపిస్తుంది, కానీ, ఏదేమైనప్పటికి, అది ఒక మనుష్యుడు రోగిగా ఉన్నప్పుడు తాను ఆరోగ్యముగా ఉన్నప్పుడు దేవునిని నిర్లక్ష్యం చేసాననే వాస్తవముపై దృష్టిసారిస్తూ ఆయన అనారోగ్య కాలములో తాను చేసిన పాపములను ఒప్పుకొని క్షమాపణను వెతకాలని నిశ్చయించుకుంటాడని మాత్రమే బోధిస్తుంది. పాపులైన దేవుని పిల్లల క్షమాపణ కొరకు దేవుడు ఒక "షరత్తును" కలిగియున్నాడని యాకోబు తెలియజేస్తున్నాడు, యిది యోహాను చెప్పినటువంటిదే, "మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును" (1 యోహాను 1:9). యాకోబు మరియు యోహాను చెప్పుచున్నదేమనగా, ఒకడు తన పాపములను దేవునితోను మరియు తన సహోదరులతోను ఒప్పుకొనునంత విధేయుడైయుండి, తనను శుద్ధిపరచమని దేవునినినడగాలి. ఈ వాక్యభాగము ప్రత్యేకముగా సంఘము యెదుట మర్యాద పూర్వకముగా "ఒప్పుకొనుట" అన్నట్టుగా, మనమాచరిస్తున్న దానితో సంబంధము కలిగియుండలేదు. కానీ ఖచ్చితముగా అటువంటి ఆలోచనను చేర్చును. ఒప్పుకొనుట ఎట్లు చేయాలని కూడ యిది ఏర్పరచబడిన పద్ధతిని వివరించుటలేదు. స్పష్టముగా, ఏ విధమైన మార్గమునైనను ఉపయోగించవచ్చును. 15 మరియు 16వ వచనములో చెప్పిన ప్రకారం సభ యెదుట దీనిని చేయవచ్చు, పెద్దల సమక్షంలోను చేయవచ్చు. మరి ఏ ఇతర అనుకూల విధానములోనైన అనగా బాధించబడిన ప్రతిఒక్కరు పాపము ఒప్పుకొను వారి యొక్క పశ్చాత్తాపమును తెలుసుకొనులాగున అతను దీనిని చేయవచ్చు. కానీ యాకోబు ఒప్పుకొనుటకు కావలసిన ప్రార్థన కంటే *ఎలా* ఒప్పుకోవాలన్న దానిని గూర్చి ఆలోచన చేసినవాడు కాదు.

## బలముగల ప్రార్థన యొక్క ప్రభావం

ప్రార్థన చేయవలసిన అవసరమైన సమయాలను గూర్చి తెలియజేస్తూ, "నీతిమంతుని

విజ్ఞాపన ... బలముగలదై యుండును" (5:16బి) అని యాకోబు చెప్పుచున్నాడు. "నీతిమంతుడనగా" తన పాపములను ఒప్పుకొని క్షమించబడినవాడన్నట్టుగా కనిపించుచున్నది. అటువంటి వారి ప్రార్థన ఫలితమును యివ్వగలదు. దాని అర్థమేమైయున్నదో మనం గ్రహించులాగున యాకోబు ఒక ఉదాహరణను ఇస్తున్నాడు. "ఏలీయా మనవంటి స్వభావముగల మనుష్యుడే; వర్షింపకుండునట్లు అతడు ఆసక్తితో ప్రార్థన చేయగా మూడున్నర సంవత్సరముల వరకు భూమిమీద వర్షింపలేదు. అతడు మరల ప్రార్థనచేయగా ఆకాశము వర్షమిచ్చెను, భూమి తన ఫలము ఇచ్చెను" (5:17, 18). అక్కడ మరల: "ఏలీయా మనవంటి స్వభావముగల మనుష్యుడే" అను లైను కలదు. దీనంతటిలో ప్రార్థనను గూర్చి, దానిశక్తిని గూర్చి నేర్చుకున్నాము. మరల మనము ఎలా అని అడుగుతాము? మనము నేర్చుకొన్నదేమనగా ఏలీయా నేడు మనకు అందుబాటులో ఉన్న అదే శక్తి మూలాలను అతడు వినియోగించుకొన్నాడు. మనము నేర్చుకోవాలసిన పాఠమేదనగా, నేడు మన జీవితంలో అటువంటిది చేయుటకు కావలసిన శక్తి మరియు బలము కేవలము, దేవుని యొద్ద మాత్రమే లభించును. ప్రార్థన మనలను దేవునిపై ఆధారపడునట్లుగా చేసి, మనలను మార్చడమే కాకుండా, దాని ద్వారా దేవుడు మనలో అనేక విషయాలను మన కొరకు మార్చుతాడు.

## ముగింపు

మనము ప్రార్థన చేయుట నేర్చుకొననంత వరకు, మన ఆత్మీయ ఎదుగుదలకు మరియు దేవుని మహిమార్థము ఉపయోగించు అనేక దీవెనలను మనకు మనమే పోగొట్టుకుంటున్నాము. యిక్కడ ఒక కథ చెప్పబడింది. హెన్రీపోర్ట్ అనువాడు ఒక మిలియన్ డాలర్ల జీవిత భీమాను కొన్నాడు. యిది జీవిత భీమా కంపెనీలోనే పనిచేస్తున్న తన స్నేహితునికి తెలిసింది, అతను ఎందుకు ఈ పాలసీ నా దగ్గర కొనలేదు అని అడుగగా, ఆయన "నీవు నన్నడగలేదు కదా" అని సమాధానమిచ్చాడు.

మనము కేవలం ప్రార్థన ద్వారా అడగకున్నందున దేవుని యొద్ద నుండి వచ్చు ఎన్నో మంచి విషయాలను, దీవెనలను కోల్పోతున్నామేమో అన్న ఈ వాక్యభాగము మనలను ఆశ్చర్యపరచుటలేదా? విశ్వాసము మార్పు తేగలదని యాకోబు చెప్పుచున్నాడు, ఆ మార్పులో విశ్వాసము మనకు ఈ క్రింది విషయాలను బోధిస్తుంది:

1. దేవునితో నిరంతర ఉత్తర ప్రత్యుత్తరములను కలిగియుండుట.
2. మన అవసరాలన్ని ఔదార్యముతో సమకూర్చబడతాయన్న నమ్మకముతో దేవునిని మొరపెట్టుకొనుడి.
3. ఆయన మార్గములకు మనలను అప్పగించుకొనుట, దేవుని పై ఆధారపడుటను తెలియజేస్తూ, మన పాపములను మరియు బలహీనతలను ఒప్పుకొనవలసినవారమైయున్నాము.

---

సూచన

[1]J. W. Roberts, *The Living Word Commentary* "The Letter of James" (Austin, Tex.: Sweet Publishing Co., 1977), 162